# WEC - NATIONAL GIRL CHILD DAY (2022 - 2023)

ABN ఆంధ్రజ్యోతి

## సిటీ కాలేజీలో బాలికా దినోత్సవం

**చార్మినార్, జనవరి 24(ఆంధ్రజ్యోతి):** మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో విమెన్స్ ఎంపవర్మెంట్ సెల్ - మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికల పరిరక్షణ, ఉన్నత విద్య ఆవశ్యకత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జాతీయ బాలిక దినోత్సవంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. భారతదేశం తరఫున బంగ్లాదేశ్‌లో జరిగిన టార్గెట్ బాల్ పోటీలో పాల్గొన్న ఎన్‌సీసీ కేడెట్ శ్రీలతను ఈసందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నర్మదా, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వేదవతి, డాక్టర్ సుదక్షిణ, సుజాత, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ కేడెట్ శ్రీలతను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ బాల భాస్కర్ తదితరులు

Date: 25/01/2023, Edition: Hyd_Abids_Mehdipatnam_Charminar, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

## సిటీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం

**దిశ, చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికల పరిరక్షణ, ఉన్నత విద్య, ఆవశ్యకత గురించి సదస్సులో చర్చించారు. నేటి గణాంకాలను గమనిస్తే, స్త్రీ సంఖ్య ఘననీయంగా తగ్గిపోతుందని, బాలికలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఎన్‌సీసీ కాడెట్ శ్రీలత, భారతదేశం తరఫున బంగ్లాదేశ్‌లో జరిగిన టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నర్మదా, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వేదవతి, డాక్టర్ సుదక్షిణ, సుజాత, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



Wed, 25 January 2023
https://epaper.dishadaily.com/c/71505371

సాక్షి

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం




**మార్గదర్శిని ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

**అబిడ్స్:** బాలికల సంరక్షణకు విద్యాసంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థలూ తమవంతు సహకారం అందజేయాలని మార్గదర్శిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు అరుణజ్యోతి పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవ వేడుకల్లో మార్గదర్శిని ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు మార్గదర్శిని సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం అరుణజ్యోతి మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే బాలికలను అన్నిరంగాల్లో ప్రావీణ్యం చెందే విధంగా విద్యాసంస్థలతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. నూర్జహాన్, ఫ్యామ్లీ కౌన్సిలర్ నిహారికా, నీలిమా, శ్రీకాంత్, మాధవి, కార్తిక్ పాల్గొన్నారు.

**సిటీ కళాశాలలో..**

**చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాలలో మహిళా సాధికారిత సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్ నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికల పరిరక్షణ, ఉన్నత విద్య, ఆవశ్యకత గురించి సదస్సులో చర్చించారు. నేటి బాలికలే రేపటి మహిళలు.. నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ఉన్నత పదవుల్లో రాణిస్తున్నారన్నారు. జాతీయ బాలిక దినోత్సవంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఎన్సీసీ కాడెట్ శ్రీలత, భారతదేశం తరపున బంగ్లాదేశ్‌లో జరిగిన బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనడం జరిగింది. కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నర్మదా, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వేదవతి, డాక్టర్ సుదక్షిణ, సుజాత, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ శంకర్‌లు పాల్గొన్నారు.



**సిటీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినిని సన్మానిస్తున్న అధ్యాపక బృందం**

Date: 25/01/2023, Edition: Hyderabad(Charminar), Page: 9
Source : https://epaper.sakshi.com/